ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -28 పేజీలు - 08 వెల - 06/- శనివారం 10 మే 2025

జవాన్ మురళీ నాయక్
వీరమరణం..

నేలకు ఒరిగిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్

తీవ్ర దిగ్భ్రాంతి చెందిన సిఎం, డిప్యూటీ సిఎంలు

కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటన

న్యూఢిల్లీ/అమరావతి**మే 9:-(రిపబ్లిక్ న్యూస్):** భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఓ తెలుగు జవాన్ వీర మరణం పొందాడు. శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం, కల్లితాండ పంచాయతీకి చెందిన మురళీ నాయక్ యుద్ధ భూమిలో కన్నుమూశాడు. మురళీ నాయక్ మరణంతో స్వగ్రామంలో విషాదం నెలకొంది. తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ వీర జవాన్ ఈ దంపతుల ఏ-కై-క సంతానం కావటం గమనార్హం. వీర జవాన్ మురళీ నాయక్ మరణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు.మిగతాది 2లో...

పాక్ పన్నాగం

400 డ్రోన్లతో దాడులకు పాల్పడిన పాక్

తిప్పికొట్టిన భారత్

త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా

అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని సిఎస్‌లకు లేఖ

భారత్‌లోని 36 సరిహద్దు ప్రాంతాలపై పాకిస్థాన్ డ్రోన్ల దాడి

భారత సైనిక స్థావరాలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా దాడులు

పౌర విమానాలను రక్షణ కవచంగా పాక్ వాడుతోందని భారత్ ఆరోపణ

న్యూఢిల్లీ,**మే 9:-(రిపబ్లిక్ న్యూస్)**భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. మిగతాది 2లో...

స్వదేశీ క్షిపణి ఆకాశ్ సత్తా..

2లో

పాకిస్థాన్ దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతున్న భారత్

భారత లక్ష్యాలపై దాడులను నిరోధించడంలో విజయవంతం

ఆర్మీ, వైమానిక దళాల వద్ద పాక్ సరిహద్దులో మోహరింపు

రక్షణ శాఖ అధికారుల ద్వారా ఏఎన్ఐకి వెల్లడి

పేదరికం లేని సమాజమే నా లక్ష్యం

జులై 10వ తేదీన హంద్రీనీవా నీటిని విడుదల

- పేదవారు పైకి వచ్చేవరకు పోరాడుతా
- అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి
- పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం
- హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు
- ఉరవకొండ నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటన
- రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడి

రాయలసీమ ప్రాంతానికి జీవనాడి అయిన హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా జూలై 10వ తేదీన నీటిని విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని చాయాపురంలో హంద్రీనీవా పనులను నేడు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ఆయన ప్రసంగించారు. ప్రాజెక్టులో ఫేజ్-1, ఫేజ్-2 కింద చేపడుతున్న 554 కిలోమీటర్ల కాలువ లైనింగ్, వెడల్పు పనుల కోసం ప్రభుత్వం రూ.3,873 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు.మిగతాది 2లో...

విచారణకు సజ్జల

మంగళగిరి టీడీపీ ఆఫీస్‌పై దాడి కేసు.

గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణ

సీఐడీ కార్యాలయం వద్ద పోలీసుల మోహరింపు

తోడుగా మాజీ మంత్రులు అంబటి, విడదల రజని

మే 9:-(రిపబ్లిక్ న్యూస్)

వైసీపీ ప్రభుత్వ హయాంలో మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడి ఘటనకు సంబంధించిన కేసులో వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి నేడు విచారణకు హాజరయ్యారు. గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన విచారణకు మరో నేత దేవినేని అవినాష్‌తో కలిసి హాజరయ్యారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై జరిగిన దాడి అప్పట్లో సంచలనమైంది. ఈ ఘటనకు సంబంధించి సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో, సీఐడీ అధికారులు జారీ చేసిన నోటీసుల మేరకు గుంటూరులోని సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు.
మిగతాది 2లో...

తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత'

38 మంది మావోయిస్టుల లొంగుబాటు

ఛత్తీస్‌గఢ్‌లో వివిధ కేడర్లలో పనిచేసిన సభ్యులు

లొంగిపోయినవారికి తక్షణ ఆర్థిక సహాయం అందజేత

ఈ ఏడాది ఇప్పటివరకు 265 మంది లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడి

తెలంగాణ ప్రభుత్వ కల్పిస్తున్న పునరావాస విధానాలు, శాంతియుత జీవనంపై ఆశతో, నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు.మిగతాది 2లో...

అనాథ పిల్లలకు అండగా పవన్ కళ్యాణ్ వేతనం

ఒక్కొక్కరికీ రూ. 5వేల చొప్పున సాయం...

మిగిలిన వేతనం వారి బాగోగులకే

ప్రతి నెలా ఇంటి వద్దనే అందించేలా ప్రణాళికలు

పదవి ఉన్నంతకాలం సాయం కొనసాగుతుందని ప్రకటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

పిఠాపురం నియోజకవర్గంలో కన్నవారు దూరమైన బిడ్డలతో మాటామంతీ

'పిఠాపురం**మే 9:-(రిపబ్లిక్ న్యూస్)**
'పిఠాపురం నియోజకవర్గ ప్రజలు ఎంతో నమ్మకంతో శాసనసభ్యుడిగా గెలిపించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు సమస్యలను పరిష్కరించడం నా బాధ్యత' అని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పేర్కొన్నారు. పిఠాపురం ప్రజలు ఇచ్చిన అధికారం ద్వారా వచ్చిన జీతాన్ని అక్కడే వినియోగించాలని నిర్ణయించుకున్నాను... అందులో భాగంగా నియోజకవర్గం పరిధిలోని తల్లిదండ్రులు లేని బిడ్డల భవిష్యత్తు కోసం ఆ మొత్తం ఇస్తున్నట్టు తెలిపారు.మిగతాది 2లో...

'జెడ్ ప్లస్' భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

హైకోర్టులో విచారణ వాయిదా

జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతపై ఏపీ హైకోర్టును ఆశ్రయించిన జగన్

ప్రాణహాని ఉందని పిటీషన్‌లో పేర్కొన్న మాజీ సీఎం

ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు...

తదుపరి విచారణ వేసవి తర్వాతకు వాయిదా

2లో

జవాన్ మురళీ నాయక్ వీరమరణం..

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు శుక్రవారం తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసన సభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీ నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళీ నాయక్‌కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ.. రాష్ట్రానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మురళీ నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణమని పేర్కొన్నారు. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తామని తెలిపారు. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మురళి నాయక్ మృతి చెందడంతో వీర జవానుకు పలువురు నేతలు నివాళులర్పించారు. ఎపి డిప్యూటి సిఎం శుక్రవారం పోస్టు పెడుతూ ...ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మురళి నాయక్ చూపిన ధైర్య, సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళీ నాయక్ పార్థివ దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తామని పేర్కొన్నారు.

సీఐడీ విచారణకు సజ్జల

(మొదటి పేజీ తరువాయి)

విచారణకు వస్తున్న సజ్జల రామకృష్ణారెడ్డి వాహనాన్ని పోలీసులు కోర్టు రోడ్డు వద్దనే నిలిపివేశారు. దీంతో ఆయన అక్కడి నుంచి సీఐడీ కార్యాలయం వరకు నడుచుకుంటూ వెళ్లారు. సజ్జలకు సంఘీభావంగా మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరులు సీఐడీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐడీ కార్యాలయం పరిసరాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కేసులో సజ్జల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్‌ల వాంగ్మూలాలను సీఐడీ అధికారులు నమోదు చేసినట్లు సమాచారం.

'జెడ్ ప్లస్' భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

హైకోర్టులో విచారణ వాయిదా

ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి హైకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ ఆయన గురువారం ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం... తదుపరి విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది. తనకు ఉన్న ప్రాణహాని దృష్ట్యా సీఆర్‌పీఎఫ్ లేదా ఎన్ఎస్‌జీలతో సెక్యూరిటీ కల్పించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని జగన్ అభ్యర్థించారు. తన నివాసం, కార్యాలయం వద్ద పటిష్టమైన భద్రతతో పాటు, జామర్లు, పూర్తిస్థాయిలో పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని కోరారు. అయితే, కేంద్రం పట్టించుకోకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తనకు తగిన భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోర్టును విన్నవించారు. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసు గానీ ఇవ్వకుండా తన భద్రతను భారీగా తగ్గించేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

అనాథ పిల్లలకు అండగా

(మొదటి పేజీ తరువాయి)

పదవి ఉన్నంతకాలం వచ్చే జీతం మొత్తాన్ని ఆ బిడ్డల సంక్షేమానికి వినియోగించనున్నట్టు స్పష్టం చేశారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పిఠాపురం నియోజకవర్గానికి చెందిన 42 మంది అనాథ పిల్లలకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు తన వేతనం నుంచి ఒక్కొక్కరికీ నెలకి రూ. 5 వేల చొప్పున రూ. 2,10,000 ఆర్థిక సాయం అందించారు. జీతంలో మిగిలిన మొత్తాన్ని కూడా వారి బాగోగులు చూసేందుకే ఖర్చు చేయనున్నట్టు ప్రకటించారు. శుక్రవారం అందుబాటులో ఉన్న 32 మందికి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్వయంగా సాయాన్ని అందజేశారు. మిగిలిన పది మందికీ జిల్లా యంత్రాంగం ద్వారా ఆ మొత్తాన్ని అందిస్తామని తెలిపారు. ప్రతి నెలా ఈ సాయం వారి ఇళ్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శాసన సభ్యుడిగా ఎన్నికైన తర్వాత వేతనం తీసుకోకూడదని నిర్ణయించుకున్నాను. ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలన్న భావనతోనే వేతనం తీసుకున్నాను. వేతనం రూపంలో తీసుకున్న ఆ మొత్తాన్ని నన్ను గెలిపించిన పిఠాపురం నియోజకవర్గం పరిధిలో కన్నవారు దూరమైన పిల్లల భవిష్యత్తు కోసం, వారి చదువుల ఖర్చు చేయాలనుకున్నాను. ప్రభుత్వం, పదవి ఉన్నంతకాల జీతం మొత్తం అనాథ బిడ్డల సంక్షేమానికి వినియోగిస్తాను" అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ శ్రీ మైలవరపు కృష్ణ తేజ, కాకినాడ జిల్లా కలెక్టర్ శ్రీ షణ్మోహన్ సగిలి, పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ చైత్ర వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం 'ఆపరేషన్ చేయూత'

38 మంది మావోయిస్టుల లొంగుబాటు

మే 9:-(రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణ ప్రభుత్వ కల్పిస్తున్న పునరావాస విధానాలు, శాంతియుత జీవనంపై ఆశతో, నిషేధిత సీపీఐ-మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు శుక్రవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న వీరు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట ఈ 38 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు పార్టీ సభ్యులు, 16 మంది మిలీషియా సభ్యులు, ఏడుగురు గ్రామ కమిటీ సభ్యులు, ఆరుగురు క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్ సభ్యులు, ముగ్గురు చేతన నాట్యమంచ్ సభ్యులు, నలుగురు గెరిల్లా రివల్యూషనరీ డిస్ట్రిక్ట్ సభ్యులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. లొంగిపోయిన వారికి పునరావాసం నిమిత్తం ప్రభుత్వం తరపున తక్షణ ఆర్థిక సహాయంగా చెక్కులను ఎస్పీ అందజేశారు.తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సంయుక్తంగా గిరిజన ప్రాంతాల్లో చేపడుతున్న 'ఆపరేషన్ చేయూత' వంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి తెలుసుకున్న వీరు, మావోయిజం మార్గాన్ని వీడి, తమ కుటుంబ సభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నారని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.
ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ కేడర్ల మావోయిస్టులు ఆయుధాలు వీడి లొంగిపోతున్నారని ఎస్పీ పేర్కొన్నారు.

పేదరికం లేని సమాజమే నా లక్ష్యం

అనంతపురం,మే 9:-(రిపబ్లిక్ న్యూస్)

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.
పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి

ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు.
పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె-క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో

ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు-బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.

స్వదేశీ క్షిపణి ఆకాశ్ సత్తా..

మే 9:-(రిపబ్లిక్ న్యూస్)

భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, పొరుగు దేశం పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే దాడులను సమర్థవంతంగా తిప్పికొడుతోందని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. భారత లక్ష్యాలపై పాక్ చేసే కుయుక్తులను భగ్నం చేయడంలో ఈ 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధం కీలక పాత్ర పోషిస్తోందని ఏఎన్ఐ వార్తా సంస్థకు అధికారులు తెలిపారు.భారత సాయుధ దళాలు "మేడ్ ఇన్ ఇండియా" ఆకాశ్ ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే వాయు రక్షణ క్షిపణి వ్యవస్థను పాకిస్తాన్ దాడులను నిరోధించడానికి విజయవంతంగా ఉపయోగిస్తున్నాయని రక్షణ శాఖ అధికారులు ఏఎన్ఐకి వివరించారు. భారత సైన్యం మరియు భారత వైమానిక దళం రెండూ ఈ క్షిపణి వ్యవస్థలను పాకిస్తాన్ సరిహద్దు పొడవునా మోహరించినట్లు వారు పేర్కొన్నారు."భారత లక్ష్యాలపై పాకిస్థాన్ చేసే దాడులను తిప్పికొట్టడంలో

'మేడ్ ఇన్ ఇండియా' ఆకాశ్ గగనతల రక్షణ క్షిపణి వ్యవస్థను భారత సాయుధ దళాలు సమర్థవంతంగా ఉపయోగిస్తున్నాయి. భారత సైన్యం, వాయుసేన రెండూ పాక్ సరిహద్దు వెంబడి ఈ క్షిపణి వ్యవస్థను కలిగి ఉన్నాయి" అని రక్షణ శాఖ అధికారులు స్పష్టం చేశారు.స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందిన ఈ ఆకాశ్ క్షిపణి వ్యవస్థ, భారత రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనలో ఒక మైలురాయిగా నిలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తక్షణమే స్పందించి, శత్రువుల ప్రయత్నాలను విఫలం చేసేందుకు ఈ వ్యవస్థలు నిరంతరం సన్నద్ధంగా ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ పరిణామం, భారత రక్షణ రంగ స్వావలంబనను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది.

పాక్ పన్నాగం

(మొదటి పేజీ తరువాయి)

అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు- తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్‌తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు-బడి ఉండాలని సూచనలు చేసింది.
భారత్‌లోని కీలక సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ గురువారం రాత్రి భారీ స్థాయిలో డ్రోన్ల దాడికి పాల్పడిందని భారత ప్రభుత్వం వెల్లడించింది. జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని సుమారు 36 ప్రాంతాలపై 300 నుంచి 400 డ్రోన్లను ప్రయోగించిందని భారత సైన్యం తెలిపింది. ఈ దాడుల వెనుక భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచారాన్ని సేకరించడమే పాక్ ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొంది.'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు ఈ సంచలన విషయాలను తెలిపారు.
గురువారం రాత్రి పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగి, నియంత్రణ రేఖ వెంబడి ఉల్లంఘనలకు పాల్పడుతూ భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు ప్రారంభించిందని వారు వివరించారు. పాక్ వైపు నుంచి వచ్చిన అనేక డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని, ఈ ఘటనల్లో పలువురు గాయపడ్డారని వారు పేర్కొన్నారు. పంజాబ్ సరిహద్దుల్లో పూర్తి అప్రమత్తత కొనసాగుతోందని, పాక్ దాడులను భారత వాయుసేన సమర్థంగా అడ్డుకుందని తెలిపారు. దాడుల కోసం టర్కీకి చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' రకం డ్రోన్లను పాకిస్థాన్ ఉపయోగించినట్లు ప్రాథమిక సమాచారం ద్వారా తెలిసిందన్నారు.ఈ దాడుల సందర్భంగా పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా వాడుకుందని భారత రక్షణ శాఖ ప్రతినిధులు తీవ్ర ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులు ప్రారంభించినప్పటికీ, కరాచీ, లాహోర్ మధ్య పౌర విమాన సర్వీసులను నిలిపివేయలేదని వారు తెలిపారు. తమ దాడులకు భారత్ నుంచి ప్రతిస్పందన వస్తుందని తెలిసి కూడా, పౌర విమానాలను అడ్డుపెట్టుకోవడం ద్వారా పాకిస్థాన్ అత్యంత బాధ్యతారహితంగా వ్యవహరించిందని అన్నారు.ఇది భారత్-పాక్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో ప్రయాణించే విమానాలతో పాటు, పాకిస్థాన్‌లోని పౌర విమానాలకు కూడా సురక్షితం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాకిస్థాన్ ప్రార్థనా మందిరాలను కూడా లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని, ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని వారు ఆరోపించారు.
అంతర్జాతీయ విమానయాన నిబంధనలను, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని భారత వాయుసేన పూర్తి సంయమనంతో వ్యవహరించిందని కల్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లు స్పష్టం చేశారు. పాకిస్థాన్ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి కవ్వింపు చర్యలను భారత్ ఉపేక్షించబోదని వారు హెచ్చరించారు

టిడ్కో గృహాలకి ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి - సిపిఐ

కర్నూలు ప్రతినిధి మే 9(రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు నగర శివారులో ఉన్న టిడ్కో గృహాల సముదాయానికి ఏపీఎస్ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కర్నూల్ డిపో 1 మేనేజర్ సుధారాణి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శి సి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు కుమారు, %చీ+% నగర శాఖ కార్యదర్శి బాబయ్య , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కర్నూల్ నగరానికి 8 కిలోమీటర్ల దూరంలో పేద ప్రజల కోసం గతంలో రాష్ట్ర ప్రభుత్వం దాదాపు పదివేల టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టిందని ఇప్పటికే అనేక సౌకర్యాలు లేక అనేక మంది చేరడం లేదని అయితే కొంతమంది పేదవారు ఇంటి అద్దె కట్టలేని వారు దాదాపు 300 కుటుంబాలు టిడ్కో గృహాలలో నివాసం ఉంటున్నారని అయితే వారికి ఉపాధి పనుల కోసం కర్నూల్ పట్టణానికి రావాలన్నా వారి పిల్లలు చదువుకోవడానికి స్కూల్ కు కాలేజీకి , రావాలన్న అక్కడ ఉంటే ప్రజలు ఎవరైనా అనారోగ్యంతో హాస్పిటల్ కి రావాలన్నా రవాణా సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఉదయం ఎలాగో పట్టడానికి వచ్చి కూలి పని చేసుకుని తిరిగి సాయంత్రం టిడ్కో గృహాల వెళ్లాలంటే సరైన రవాణా సౌకర్యాలు లేక ప్రవేట్ వాహనాలు 200,300, వందలు అడుగుతున్న పరిస్థితి ఉందని వారు రోజంతా కష్టపడి పని చేసి సంపాదించిన డబ్బులు ఎక్కువ శాతం రవాణా కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని దీనివల్ల చాలామంది పేద ప్రజలు టిడ్కో గృహాలలో జాయిన్ అయి తిరిగి పట్టణాల్లో అద్దె గృహాలకు వెళ్ళిపోతున్నారని కావున ఏపీఎస్ఆర్టీసీ వారు స్పందించి టిడ్కో గృహాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించే అక్కడ ప్రజలకు విద్యార్థులకి అందరికీ రవాణా సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో టిడ్కో గృహాల ప్రజలతో కలిసి ప్రత్యక్ష ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

జిల్లాలో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన కర్నూలు పోలీసులు

అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, లాడ్జిల లో ముమ్మర తనిఖీలు..

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 9)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపి గారి ఆదేశాలతో, కర్నూలు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ పర్యవేక్షణలో కర్నూలు జిల్లా వ్యాప్తంగా గురువారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. జిల్లాలోని కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలలో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు,లాడ్జీలు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్ లు, బార్డర్ చెక్ పోస్టులు అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. లాడ్జీలకు అనుమానాస్పద వ్యక్తులు గాని , కొత్తగా ఎవరైనా వ్యక్తులు తారసపడితే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని లాడ్జీ నిర్వహకులకు పోలీసు అధికారులు తెలియజేశారు.

పూడికతీత పనులు పకడ్బందీగా చేపట్టాలి

నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు ప్రతినిధి మే 9 (రిపబ్లిక్ న్యూస్)

నగరంలోని 52 వార్డుల్లో చేపట్టిన పూడికతీత పనులను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పెద్దపడఖాన, దండెగేరి, తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మెరుగైన పారిశుధ్యాన్ని అందించేందుకు చర్యలు చేపట్టామని, అందులో భాగంగా రూ.1.06 కోట్లతో పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి వార్డులో 15 మందికి పైగా ప్రత్యేక సిబ్బందితో ప్రధాన మురుగు కాలువల్లో వ్యర్థాల తొలగింపు పనులు చురుగ్గా జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సుద్దవాగులో తొలి దశ పూడికతీత పనులు పూర్తి అయ్యాయని, కెసి కెనాల్‌లో సైతం పూడికతీత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నగర ప్రజలు నగరపాలకకు సహకరించాలని, వ్యర్థాలను మురుగు కాలువల్లో, నదుల్లో వేయొద్దని, వాటిని పారిశుధ్య సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కురుబ పరమేష్, డిఈఈ గంగాధర్, ట్రైనీ ఏఈ మహేష్, శానిటేషన్ ఇంస్పెక్టర్ జిలాని, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నాలుగు రోజులు ఉరుసు ఉత్సవాలు

మంత్రాలయం మే9(రిపబ్లిక్ న్యూస్):-

కర్నూలు జిల్లా కౌతాళం మండలం లో వెలసిన శ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గా 321వ ఉరుసు ఉత్సవాలు జరుగుతాయి. ఆంధ్ర, కర్ణాటక నుంచి ఈ ఉరుసు ఉత్సవాలు చూడటానికి వస్తారు.శ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి దర్గా ఆలయ ధర్మకర్త మున్నా షాషు ఉత్సవాలు ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు.నేటి నుంచి నాలుగు రోజులు జరిగే ఉత్సవాలకు శ్రీ జగద్గురు ఖాదర్ లింగా స్వామి ని దర్శించు కోవడానికి పలు రాజకీయ పార్టీ నాయకులును ఆలయ ధర్మకర్త తెలిపారు.10న గంధం,11న ఉరుసు,12న సప్రా సరీస్,13న జీయరిత్ కార్యక్రమలు వైభావంగా జరుగుతాయాన్నారు.ఉత్సవాలకు ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా పోలీస్ అధికారులు, రెవెన్యూ, విద్యుత్ అధికారులు సహకరించలని ఆలయ ధర్మకర్త కోరారు.

క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ సెట్ 2025 మే 15 వరకు పెంపు

రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు

కర్నూలు ప్రతినిధి మే 9 (రిపబ్లిక్ న్యూస్)

క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు నిర్వహించే అర్హత పరీక్ష, సిల్వర్ సెట్ 2025 గడువును మే 15 వరకు పెంచుతున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలిపారు. క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ సెట్ అంటే ఎంతో ప్రతిష్టాత్మకమైన సెట్ అని ఈ సెట్ గురించి చాలా మంది విద్యార్థులకు తెలియాలనే ఉద్దేశంతో గడువు పెంచామన్నారు. అదే విధంగా ఉమ్మడి కర్నూలు జిల్లా చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎక్కువగా ఉన్నారని వారిని కూడా దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సిల్వర్ సెట్ అర్హత పరీక్ష మే 29న నిర్వహిస్తున్నట్లు క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు తెలియజేశారు.

వివాహ వేడుకలో పాల్గొన్న కోడుమూరు అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ :మీసాల ప్రేమ్ కుమార్



కర్నూలు మే9(రిపబ్లిక్ న్యూస్):- కోడుమూరు పట్టణంలోని శ్రీరాముల దేవాలయంలో గల కల్యాణమండపంలో రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్ సభ్యులు శ్రీ తాయప్ప గారి పెద్ద కుమారుడు RSS సంఘ సభ్యులు వీరేష్ గారి వివాహంలో పాల్గొని నవదంపతులకు శుభాకాంక్షలు తెలిపిన భారతీయ జనతా పార్టీ కోడుమూరు నియోజకవర్గం కన్వీనర్ మీసాల ప్రేమ్ కుమార్ గారు రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ కృష్ణగారు కోడుమూరు మాజీ మండల అధ్యక్షులు శ్రీరామ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సల్వాడి సురేంద్ర రాష్ట్ర ఓబీసీ సెక్రటరి మురళి నాయుడు చేనేత కమిటీ సభ్యులు లక్ష్మణ్ గారు మరియు VHP సభ్యులు నటరాజ్ గారు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

కిశోరి వికాసంపై అవగాహన సదస్సు

మంత్రాలయం మే9(రిపబ్లిక్ న్యూస్):-

బాల్య వివాహాలపై కిశోర బాలికలకు, తల్లిదండ్రులకు అవగాహన తప్పనిసరితో పాటు,కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత అంటూ ఐసిడిఎస్ మంత్రాలయం ప్రాజెక్టు సూపర్ వైజర్లు కాత్యాయని, భాగ్యలక్ష్మి బాయి తెలిపారు.శుక్రవారం కోసిగి మండలం సజ్జలగుడ్డం మరియు జంపాపురం గ్రామాల యందు వేర్వేరుగా ఏర్పాటు చేసిన కిశోరి వికాసంపై వేసవి సెలవుల కార్యక్రమంలో భాగంగా సజ్జలగుడ్డం నందు సూపర్ వైజర్ కాత్యాయని, జంపాపురం నందు సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి బాయి ఆద్వర్యంలో కిశోర బాలికలకు,తల్లిదండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ,18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లి చేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, బాల సంజీవని ద్వారా గర్భవతులకు,బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని,శిశు మరణాలు జరగకుండా ఉండేందుకు అవసరమైన ఐరన్,ప్రొటీన్లు అందించే ఆహారం తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వనజాక్షి, రామలక్ష్మి,సరోజ,లక్ష్మి, భాగ్యలక్ష్మి,పెద్దక్క తదితరులు పాల్గొన్నారు

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న

వైన్ షాప్ లపై చర్యలు తీసుకోవాలి-డివైఎఫ్ఐ డిమాండ్

కర్నూలు ప్రతినిధి మే 9 (రిపబ్లిక్ న్యూస్)

జిల్లాలోని ఎక్సైజ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైన్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైన్ షాపులు విచ్చలవిడిగ సమయపాలన పాటించకుండా ఉదయం నుండి రాత్రి 11 గంటల వరకు, వయసుతో సంబంధం లేకుండా చిన్నపిల్లలకి సైతం వైన్ విక్రయించడం జరుగుతుంది, వైన్ షాపుల ముందు గుంపులు గుంపులుగా చేరి రోడ్లు మొత్తం బ్లాక్ చేస్తున్న ప్రయాణికులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు తప్ప చర్యలు తీసుకోవడం లేదు. అలాగే కేసులు కేసులు ఒకే పర్సన్ అమ్మడం ద్వారా వారు అక్రమంగా గ్రామీణ ప్రాంతాల్లోన వైన్ షాపులు లేని లేబర్ ఏరియాలలో విచ్చలవిడిగా వారికి నచ్చిన రేట్ కి విక్రయిస్తున్నారు. దీనికి కారణం వైన్ షాపులు అనధికారికంగా అమ్మేవారికి వైన్ బాటిల్స్ ను సప్లై చేయడమే కాబట్టి జిల్లా ఎక్సైజ్ అధికారులు వైన్ షాప్ ల నిర్వహణపై వెంటనే పరిశీలించి ప్రభుత్వ నిర్బంధనలను తుంగలో తొక్కి వారికి ఇష్టం వచ్చినట్టు లాభార్జనే ధ్యేయంగా నిర్వహిస్తున్న వాటిపై మరియు అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

రక్తదానం చేయండి ప్రాణాలను కాపాడండి

మంత్రాలయం మే9(రిపబ్లిక్ న్యూస్):-

కౌతళం మండలం బదినేహాళ్ గ్రామనికి చెందిన సంకిపాగి నాగరాజు రాఘవ లారెన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 40 సార్లు రక్తదానం చేయడం జరిగింది. అలాగే శుక్రవారం రోజున బళ్ళారి OPD హాస్పెటల్ నందు శిరుగుంప తాలూకా ధ్యాసనూరు గ్రామంనివాస్తులైన మేఘన అనే గర్భవతికి అత్యవసర పరిస్థితుల్లో B-నెగిటివ్ బ్లడ్ దానం చేయడం జరిగినది. కౌతాళం మండలం రెడ్ రిలేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అశోక్ నంద తెలిపారు.

340 సి రోడ్డు వెడల్పునకు భూమి యజమానులు సహకరించాలి

మే 16 లోపల యజమానులు వారి డాక్యుమెంట్లు సమర్పించాలి -జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య...

కర్నూలు ప్రతినిధి, మే 9:-(రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు నగరం గుండా వెళ్లే 2.3 కిలోమీటర్ల పొడవైన నంబర్ 340- సి రోడ్డు వెడల్పు చేయు కార్యక్రమానికి సంబంధించిన భూ యజమానులు మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. నవ్య కోరారు.శుక్రవారం ఉదయం మున్సిపల్ కౌన్సిల్ హాల్ సమావేశం మందిరంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీ దామోదరం సంజీవయ్య సర్కిల్ నుండి నందికొట్కూరు రోడ్డు లో శ్రీ సాయి గార్డెన్స్ వరకు రోడ్డు వెడల్పులో ప్రభావితమయ్యే భవన మరియు స్థలము యజమానులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... నాలుగు నెలల క్రితం జరిగిన సమావేశం లో మీ అందరి కోరికపై 120 అడుగుల వెడల్పు ఉండాల్సిన రోడ్డును 100 అడుగుల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వాన్ని ఒప్పించడం జరిగిందని, కావున భవన , స్థలం యజమానులు వెంటనే తమకు సంబంధించిన డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కి అందించి మున్సిపల్ అధికారులకు కు సహకరించాలని కోరారు.ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన రివైజ్డ్ వాల్యుయేషన్ (సబ్ రిజిస్టర్ కార్యాలయం వారి వాల్యుయేషన్) ప్రకారం ఖాళీ స్థలానికి టిడిఆర్ బాండ్ల రూపంలో మరియు భవనాలకు వాటి ప్లింత్ ఏరియా ను బట్టి ఆర్ అండ్ బి విభాగం వారు చేసే వ్యాల్యూషన్ బట్టి నగదు చెల్లించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ భూ యజమానులకు తెలియజేశారు. మే 16 లోపల యజమానులు వారికి సంబంధించిన డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వాటిని వెంటనే స్క్రూటినీ చేసి అప్రూవల్ చేయడం జరుగుతుందని , తదుపరి సర్వే చేసి రోడ్డును నిర్మించడం కూడా జరుగుతుందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. యజమానులు వీలైనంత త్వరగా డాక్యుమెంట్లను మున్సిపల్ కార్పొరేషన్ కు అందజేసి సహకరించవలసిందిగా కోరారు.

ఈ సందర్భంగా కొంతమంది యజమానులు అడిగిన సమస్యలకు జాయింట్ కలెక్టర్ సమాధానమిచ్చారు. కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ... భూమి యజమానులకు అనుకూలంగా ప్రభుత్వాన్ని 100 అడుగుల వెడల్పు ఉండే విధంగా ఒప్పించడం జరిగిందని కావున వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు కార్యాలయానికి ఆలస్యం లేకుండా అప్పగించి సహకరించవలసిందిగా కోరారు. ఇంతవరకు 90 మంది డాక్యుమెంట్లు సమర్పించారని, మిగిలిన వారు వెంటనే సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించే చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. భూ యజమానుల అనుమానాలు , సమస్యలను సహృదయంతో పరిష్కరిస్తామని,ఎటువంటి అనుమానాలు లేకుండా డాక్యుమెంట్స్ ని సమర్పించినట్లయితే వేగంగా మిగిలిన పనులు చేస్తామని కమిషనర్ తెలియజేశారు.

ఈ సమావేశానికి టౌన్ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ , భూ యజమానులు పాల్గొన్నారు.

రిపబ్లిక్

శనివారం 10 మే 2025

డి ఎస్ సి అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ శిక్షణ ప్రారంభం

కాకినాడ జిల్లా ప్రతినిధి మే 9 రిపబ్లిక్ న్యూస్

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన డి ఎస్ సి ఉచిత ఆన్లైన్ శిక్షణ తరగతులు గురువారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఆర్థిక భారం కారణంగా శిక్షణ తీసుకోలేని నిరుద్యోగ యువతను ప్రోత్సహించే లక్ష్యంతో కాకినాడకు చెందిన ప్రఖ్యాత శ్యామ్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు నాలుగు రోజుల క్రితం ఆన్లైన్ ద్వారా అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా విశేష స్పందన లభించింది. కాకినాడ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి ఇప్పటివరకు సుమారు 1000 మంది అభ్యర్థులు ఉచిత శిక్షణ కోసం నమోదు చేసుకోగా, గురువారం ఎంపీ ఉదయ శ్రీనివాస్ వర్చువల్ గా ఆన్లైన్ ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత శ్యామ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ముందుకు రావడం అభినందనీయమన్నారు. అభ్యర్థుల నుండి వస్తున్న స్పందన దృష్టిలో ఉంచుకుని ఉచిత శిక్షణ కోసం నమోదు చేసుకునేందుకు రేపటి వరకు గడువు పొడిగించామని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

APTF చిత్తూర్ జిల్లా శాఖ ఉద్యోగుల,ఉపాధ్యాయుల పలు అపరిష్కృత సమస్యల పై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా.

చిత్తూర్ జిల్లా ప్రతినిధి 9/ మే/ 2025 (రిపబ్లిక్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రం అంతటా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న నిరసన మరియు ధర్నా కార్యక్రమంలో భాగంగా APTFచిత్తూర్ జిల్లా శాఖ పక్షాన నిరసన కార్యక్రమం లో సభ్యులు పాల్గొనడం జరిగింది." ఈ ధర్నా కార్యక్రమం లో APTF చిత్తూర్ జిల్లా అధ్యక్షులు గోపినాథ్ మాట్లాడుతూ GO 117 కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన 9 రకాల పాఠశాలలు గందరగోళంగా తయారైందని, పాత విధానం లోనే 1-5తరగతుల ప్రాథమిక పాఠశాలలు, 1-8ప్రాథమికొన్నత పాఠశాలలు, 6-10ఉన్నత పాఠశాలలు విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. 'ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ, ' PRC పెండింగ్ బకాయిలు, DA లు విడుదల చేయాలనీ. 12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటు చేసి మధ్యంతర భృతి 30%ఇవ్వాలని కోరారు, "ఈ ధర్నా కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు,"ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్ నాయుడు, చంద్రన్, జగదీష్, మధు, తులసి, వేణు, చిరంజీవి, నవీన్, వాసు, ఆఫ్జాల్,లక్ష్మీపతి,కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్, ఇబ్రహీం, అదిత్యన్ మాబుబష, నటరాజ, రాజశేఖర్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

APTF చిత్తూర్ జిల్లా శాఖ ఉద్యోగుల,ఉపాధ్యాయుల పలు అపరిష్కృత సమస్యల పై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా.

చిత్తూర్ జిల్లా ప్రతినిధి 9/ మే/ 2025 (రిపబ్లిక్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రం అంతటా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగుతున్న నిరసన మరియు ధర్నా కార్యక్రమంలో భాగంగా APTFచిత్తూర్ జిల్లా శాఖ పక్షాన నిరసన కార్యక్రమం లో సభ్యులు పాల్గొనడం జరిగింది." ఈ ధర్నా కార్యక్రమం లో APTF చిత్తూర్ జిల్లా అధ్యక్షులు గోపినాథ్ మాట్లాడుతూ GO 117 కు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చిన 9 రకాల పాఠశాలలు గందరగోళంగా తయారైందని, పాత విధానం లోనే 1-5తరగతుల ప్రాథమిక పాఠశాలలు, 1-8ప్రాథమికొన్నత పాఠశాలలు, 6-10ఉన్నత పాఠశాలలు విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. 'ప్రధాన కార్యదర్శి ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ, ' PRC పెండింగ్ బకాయిలు, DA లు విడుదల చేయాలనీ. 12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటు చేసి మధ్యంతర భృతి 30%ఇవ్వాలని కోరారు, "ఈ ధర్నా కార్యక్రమం అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు,"ఈ కార్యక్రమం లో చంద్రశేఖర్ నాయుడు, చంద్రన్, జగదీష్, మధు, తులసి, వేణు, చిరంజీవి, నవీన్, వాసు, ఆఫ్జాల్,లక్ష్మీపతి,కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం, ప్రభాకర్, ఇబ్రహీం, అదిత్యన్ మాబుబష, నటరాజ, రాజశేఖర్,శంకర్,తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ N.T.K నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలి

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 9)

రాయలసీమ విద్యాలయంలో పనిచేస్తున్నటువంటి ప్రొఫెసర్ N.T.K నాయక్ ను తక్షణమే విధుల నుండి తొలగించాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి-కుల-ప్రజా-మహిళా సంఘాల ఐక్య వేదిక నాయకులు శేషఫణి, పట్నం రాజేశ్వరి, నక్కలమిట్ట శ్రీనివాసులు, ఖధీరుల్లా, సీమకృష్ణ, వెంపేంట రాంబాబు,భరత్ కుమార్ ఆచారి,నంది విజయలక్ష్మీ , పెరుగు శివకృష్ణ, కరుణాకర్, నాగభూషణం లు డిమాండ్ చేస్తూ వైస్ ఛాన్సలర్ డాక్టరు వెంకట బసవరావు మరియు రిజిస్ట్రార్ విజయకుమార్ నాయుడు లకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం విద్యాలయ కేంద్రంగా కాకుండా అక్రమార్కులకు అవినీతిపరులకు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారడం బాధాకరం అని వారు తెలిపారు. రాయలసీమ ప్రాంతానికి తలమానికంగా నిలిచిన రాయలసీమ విశ్వవిద్యాలయం అభివృద్ధికి నోచుకోక పోవడం శోచనీయమని వారు అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గా, ఇంఛార్జి వైస్ ఛాన్సలర్ గా పనిచేసి ప్రస్తుతం రెక్టారుగా పనిచేస్తున్న N.T.K నాయక్ అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా, రోస్టర్ అమలు చేయకుండా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగాల భర్తీ చేసుకుని తనకంటూ ఒక కోటరీ ఏర్పాటు చేసుకుని నియంతలా యూనివర్సిటీలో చలామణీ అవుతున్నాడని వారు తెలిపారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తు తనకు తిరుగు లేకుండా చేసుకున్నాడని వారు అన్నారు. ప్రొఫెసర్ %చీ.ు.ఖ% నాయక్ పై %జ.దీ.జ×ణ% వారు మరియు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ వారు విచారణ జరిపి అవినీతికి పాల్పడినది వాస్తవమని ఉన్నత విద్యా మండలి వారికి నివేదిక అందజేస్తూ చర్యలకు సిఫారసు చేశారు. ఉన్నత విద్యా మండలి వారు %చీ.ు.ఖ% నాయక్ అవినీతిపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం N.T.K నాయక్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని అడిషనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ పోలీసు వారికి ఎండార్స్మెంట్ పంపించడం జరిగింది అని వారు తెలిపారు. అయితే గత ప్రభుత్వ అండతో N.T.K నాయక్ అన్నీ తొక్కి పెట్టించు కున్నాడు కానీ

యూనివర్సిటీ పాలకమండలి %చీ.ు.ఖ% నాయక్ కు రెండు ఇంక్రిమెంట్స్ కట్ చేసి అడ్మినిస్ట్రేషన్ పరంగా,ఆర్థికపరంగా ఏలాంటి అధికారి పదవులు లేకుండా ప్రొఫెసర్ గా (రెక్టారు) మాత్రమే అవకాశం ఇచ్చి శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు తీర్మానం చేశారని వారు అన్నారు. N.T.K నాయక్ అవినీతి అంతా ఇంతా కాదు కొన్ని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారని, యూనివర్సిటీ భూములు సుమారు 150 ఎకరాలు కూడా గత ప్రభుత్వ రాజకీయ నాయకులకు అప్పనంగా కట్టబెట్టారని వారు తెలిపారు. N.T.K నాయక్ చేసిన అవినీతి అక్రమాల పై చర్యలు చేపట్టాలని లేని పక్షంలో యూనివర్సిటీ ముందు ప్రజా కుల సంఘాలు పోరాటం చేయాల్సి వస్తుందని వారు తెలుపుతూ రాయలసీమ విశ్వవిద్యాలయం ఉద్యోగులతో కలిసి ఉపకులపతి గారికి, రిజిస్ట్రార్ గారికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది.

ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ దిశ ఒన్ స్టాప్ కేంద్రం, మహిళాప్రాంగనాన్ని శక్తి సదన్ పరిశీలించిన న్యాయమూర్తి

కర్నూలు ప్రతినిధి మే 09 (రిపబ్లిక్ న్యూస్)

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శుక్రవారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు గల దిశ ఒన్ స్టాప్ కేంద్రం మరియు, మహిళాప్రాంగనాన్ని శక్తి సదన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి వాటిని సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచనలు చేశారు అనంతరం అక్కడ వున్న వారికి ఏమైనా న్యాయపరమైన సమస్యలు వస్తే 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలియజేశారు. ప్రాంగణంలో

సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు. అక్కడ ఉన్నవారు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సదస్సులో పాల్గొన్న లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందేందుకు అందరూ అర్హులని తెలిపారు. వన్ స్టాప్ సెంటర్ నందు

ప్రభుత్వం ద్వారా అందజేసే బాధితుల పరిహారానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ మరియు మహిళా ప్రాంగణం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మే 20న రైల్వేలో పని నిలుపుదల చేయాలి

కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి.

జిల్లా ప్రతినిధిమే 9, రిపబ్లిక్ న్యూస్: రైల్వే రంగంలో మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కాకినాడ రైల్వే డిపార్ట్మెంట్ ఎస్ ఎస్ ఈ రవి కృష్ణకు రైల్వే కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నర్సింహులు, సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ లు సమ్మె నోటీసులు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో రైల్వే రంగా కీలక రంగమని అటువంటి రంగంలో సమ్మె పాటించాలని అధికారులను కోరారు. కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, డైలీ వేజ్ పేరుతో పర్మినెంట్ ఉద్యోగాలు నియమించవలసిన స్థానంలో వీరితో పని చేయించి అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అన్నారు. వెంటనే కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ డైలీ వేజ్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. కార్మికుల హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినాల కోసం ప్రపంచంలోనే మొట్టమొదట పోరాటం ప్రారంభించిన రంగం రైల్వే రంగమని అటువంటి గొప్ప చరిత్ర కలిగినటువంటి రైల్వేను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం చాలా దారుణం అన్నారు. కార్మిక చట్టాలను మార్పు చేసి కార్మికులను బానిసలుగా చేస్తున్నారని 4 లేబర్ కోడ్స్ ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని రైల్వే రంగంలో కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని కోరారు. ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా స్వచ్ఛందంగా వచ్చి సమ్మె ప్రదర్శనలో పాల్గొనాలని అన్నారు.

కారుణ్య నియామక పత్రాలు అందజేత

కర్నూలు, ప్రతినిధి మే 09(రిపబ్లిక్ న్యూస్)

శుక్రవారం కర్నూలు నగరపాలక సంస్థ నందు పారిశుద్ధ్య కార్మికురాలుగా పనిచేస్తూ డిసెంబర్ 21, 2023న అనారోగ్యంతో మరణించిన పి.మాదక్క కుమారుడికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తూ కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ మాదక్క కుమారుడు పంభ శేఖర్కు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పాలక మండలిలకు దరఖాస్తుల ఆహ్వానం

విలేకరులతో మాట్లాడుతున్న ఈవో నాగప్రసాద్

బండి ఆత్మకూరు ,మే 9, (రిపబ్లిక్ న్యూస్): బండి ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో వెలసిన దేవాలయాలకు నూతన పాలకమండలి ఏర్పాటు కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగప్రసాద్ తెలిపారు. ఇందుకు సంబంధించి దేవదాయ శాఖ నంద్యాల వారి ఆదేశాల మేరకు శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. మండలంలోని ఈర్నపాడు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి, ఈశ్వర, కోదండ రామస్వామి దేవస్థానంతో పాటు బండి ఆత్మకూరులోని శ్రీ లక్ష్మీ జనార్ధన స్వామి, ఆంజనేయస్వామి ఆలయం నూతన పాలకమండలీల నియామకానికి ఈనెల 6న దేవదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆయన చెప్పారు. అలాగే మండలంలోని సింగవరం గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి, వెంకటేశ్వర స్వామి, ఆంజనేయస్వామి ఆలయం, సంత జూటూరు గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి, ఆంజనేయ స్వామి దేవస్థానం, పెద్ద దేవలాపురం గ్రామంలో వెలసిన శ్రీ వరదరాజ స్వామి, శ్లింగమయ్య స్వామి, ఆంజనేయస్వామి దేవస్థానం, కడమల కాల్వ గ్రామంలో వెలసిన శ్రీ చెన్నకేశవ స్వామి, భోజనం గ్రామంలో వెలసిన శ్రీ ముక్తేశ్వర స్వామి దేవస్థానాలకు నూతన పాలకమండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ అయినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు. ఆసక్తి గలవారు 9 మందికి మించకుండా దరఖాస్తు చేసుకోవాలని పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 25 లోపు జిల్లా దేవదాయ శాఖ అధికారి నంద్యాల వారికి సమర్పించాలని ఆయన సూచించారు.

వ్యక్తి అదృశ్యం...

అదృష్టమైన వ్యక్తి గువ్వల రాజు

రిపబ్లిక్ న్యూస్. (మే 9)గడివేముల మండలంలోని కే బొల్లవరం గ్రామానికి చెందిన గువ్వల రాజు 38 సంవత్సరాలు గత 14రోజుల నుండి కనబడటం లేదని రాజు అన్న గువ్వల జనార్ధన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఫిర్యాదుడు గువ్వల జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గువ్వల రాజుకు 20 సంవత్సరాల క్రితం వివాహం అయినదని, ఒక కుమారుడు సంతానం, ప్రస్తుతం భార్యా,భర్తలు సంసార విషయంలో మనస్పర్ధలు వచ్చి ప్రస్తుతం విడివిడిగా ఉంటున్నారని గువ్వల రాజు భార్య తన కొడుకుతో బండి ఆత్మకూరు మండలం ఎర్రగుంట గ్రామంలో నివాసం ఉంటున్నారని తెలిపారు. గువ్వల రాజు గడివేముల చెందిన కొందరి జీవాలను మేపుటకు కూలికి వెళ్లేవాడని, రాజు కనబడకపోయేసరికి రాజు అన్న జనార్ధన్ సదరు జీవాలు ఉన్నవారికి అడగక వారు జీవాలు వేపుటకు కూలీలకు రావడంలేదని రాజు గడివేముల వైన్ షాప్ సమీపాన సెల్ షాప్ నందు సెల్ఫోన్ ఛార్జింగ్ పెట్టి రిపేరు చేయించుకునే వాడని చెప్పడంతో ఈ విషయాన్ని సెల్ షాప్ ఓనర్ ఇంతియాజ్ను గువ్వల రాజు అన్న జనార్ధన్ అడగగా సెల్ షాప్ ఓనర్ ఇంతియాజ్ మాట్లాడుతూ సుమారు 14 రోజుల క్రితం సెల్ షాప్ లో ఫోన్ పెట్టి రాలేదని గువ్వల రాజు అన్న జనార్ధన్ కు సెల్ షాప్ యజమాని తెలిపారు. గువ్వల రాజు కొడుకుకు గువ్వల వెంకటేష్ కు తన తండ్రి కనబడడం లేదని తెలిపిన వారు స్పందించకపోవడంతో గువ్వల జనార్ధన్ తన బంధువుల వద్ద ఇండ్ల వద్ద వెతికిన ఆచూకీ లభించకపోవడంతో గువ్వల జనార్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగార్జున రెడ్డి తెలిపారు.

జి.పుల్లారెడ్డి దంత వైద్య కళాశాలను సందర్శించిన డా. ఎన్టీఆర్‌యూనివర్సిటీ వీసి

కర్నూలు, ప్రతినిధి మే 09(రిపబ్లిక్ న్యూస్) డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, మాట్లాడుతూ జి.పుల్లారెడ్డి దంత వైద్య కళాశాల , కర్నూలు పర్యటనలో భాగంగా ఈరోజు కర్నూలు పట్టణంలోని ప్రముఖ జి.పుల్లారెడ్డి దంత వైద్య కళాశాలను సందర్శించిన అనంతరం కీ.శే.జి.పుల్లారెడ్డి చిత్రపటానికి పూల మాలతో నివాళులర్పించారు. వారి అడుగు జాడలలో నడుస్తు కాలేజిని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని వారిని అభినందించారు.జి.నారాయణమ్మ పుల్లారెడ్డి అడిటోరియం నందు జరిగిన ఉపాధ్యాయ మరియు విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమ%శ%లో కాలేజి యందు దంత వైద్య పరికరాలు మరియు మౌళిక సదుపాయాలు, వీటితో పాటు అనుభవజ్ఞులైన భోధన సిబ్బంది వుండటం చాలా సంతోషకరమని అన్నారు.కాలేజికి సంబంధించిన ఏ విషయంలోనైనా నా దృష్టికి తీసుకవచ్చినట్లయితే వెంటనే స్పందించి తగు నిర్ణయం తీసుకుంటానని అన్నారు.ప్రతి సంవత్సరము ప్రతిభ కనబరిచిన కాలేజ్ కి బెస్ట్ కాలేజ్ ఆఫ్ యూనివర్సిటీ అవార్డ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ట్రెనింగ్ మీద ఆసక్తి ఉన్న సీనియర్ రిటైర్డ్ ప్రొఫెసర్ ని ప్రోత్సహిస్తు వారి సేవలను ఉపయోగించుకోవడానికి అనే సాకర్యం తీసుకొచ్చామని తెలియజేశారు.డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్ కి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో భోధన సిబ్బంది, మరి విద్యార్థులతో పాటు భోధనేతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి జి. పుల్ల రెడ్డి డెంటల్ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్, వై.మురళీధర్ రెడ్డి, డెంటల్ కాలేజ్ ప్రిన్సిపల్, డా.ఎస్.నాగలక్ష్మి రెడ్డి, ప్రొఫెసర్ %డ% హెచ్ ఓ డి ఆర్థో డాంటిక్స్, డా. ఎం.భారతి, ప్రొఫెసర్ %డ% హెచ్ ఓ డి, డా.దుగ్గినేని శ్రీనివాసులు ప్రొఫెసర్, డా. వి. సాయిరాం మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

తమిళనాడుకు బయలుదేరిన డైరెక్టర్ కాత్లే శ్రీధర్ బృందం

ఆదిలాబాద్ జిల్లా మే 09 (రిపబ్లిక్ న్యూస్):- అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం దుబార్ పేట గ్రామానికి చెందిన ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘానికి తమిళనాడు నుండి పిలుపు రావడంతో ఈరోజు కళాకారులు తమిళనాడుకు బయలుదేరడం జరిగింది...ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..... తమిళనాడు రాష్ట్రం తంజావూరులో నిర్వహించనున్న సెలంగై నాదం అనే కార్యక్రమాన్ని ఎస్ జెడ్ సి సి వారు నిర్వహించగా మా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘానికి ఈ కార్యక్రమంలో గుస్సాడీ కొమ్ముకోయ నృత్యాన్ని ప్రదర్శించడానికి ఆహ్వానంపలికారని ఈ కార్యక్రమంలో మా ప్రదర్శనలు ఇవ్వడానికి ముందు ఇచ్చోడలో గల కే బీ కాంప్లెక్స్ లో కొమరం భీమ్ విగ్రహానికి నివాళులు అర్పించి బయలుదేరామని తెలిపారు...కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ కార్యదర్శి కాత్లే ఆనంద్ రాము రాజేంద్రప్రసాద్ లింగు జలంధర్ దేవురావు పవన్ సందీప్ పవన్ లక్ష్మణ్ చరణ్ ఉదయ్ అక్షయ్ భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు

సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలకు అడ్డుకట్ట...

ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై వర్క్ షాప్ .

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 9) నేరం చేసిన నిందితులు తప్పించుకోవడానికి వీలులేకుండా శిక్షలు పడే విధంగా చేయడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. సాంకేతిక పరిజ్ఞానంతో నేరాలకు అడ్డుకట్ట వేస్తామని కర్నూలు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు. నేరస్థులు తప్పించుకోకుండా నేర స్థలంలో సాక్ష్యా ధారాల సేకరణ, వాటి భద్రతా ప్రమాణాలు ఎలా పాటించాలనే విషయంపై పోలీసు అధికారులు, దర్యాప్తు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ డిజిపి ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై వర్క్ షాప్ నిర్వహించారు. శుక్రవారం కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల అధికారులు, దర్యాప్తు అధికారులు, స్టేషన్ రైటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ...నేరాళ్లు సాంకేతికతను ఉపయోగిస్తున్న నేపథ్యంలో వారిని ఎదుర్కొనేందుకు పోలీసులు అత్యాధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ఫోరెన్సిక్ నిపుణులు మాట్లాడారు. సాక్షులు రాజీ అయినా కూడా నిందితులకు సైంటిఫిక్ ఎవిడెన్స్ తో శిక్షలు పడేవిధంగా చేయడమే ఈ కార్యక్రమమని తెలిపారు. పోలీసు అధికారులకు, దర్యాప్తు అధికారులకు, స్టేషన్ రైటర్లకు పలు విషయాల పై దిశా నిర్దేశం చేశారు. సందేహాలను నివృత్తి చేశారు. హత్యలు, పోక్సో కేసులు, సైబర్ క్రైమ్ వంటి నేరాలు జరిగినప్పుడు దర్యాప్తులు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఫోరెన్సిక్ సంబంధించి సాక్ష్యాలను ఏవిధంగా సేకరించాలనే విషయాల పై అవగాహన చేశారు. డిఎన్ఏ విశ్లేషణ , వేలిముద్రలు , రక్తపు మరకల నమూనాల లో సాక్ష్యాధారాలు సేకరించడం, కేసుల నమోదు , సంబంధిత ప్రోసిజర్ సీజ్ చేసిన సెల్ ఫోన్లు, మొబైల్ నెంబర్లు, సిసిటివి ఫుటేజ్ లు, సంఘటన ప్రాంతాలలో దొరికిన ప్రతి వస్తువులను, ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించేటప్పుడు ఆ పత్రాల పై

అధికారుల సంతకాలు, స్టాంప్ ముద్ర సీళ్ళు, పకడ్బందీగా 48 గంటలలో పంపించాలని ఫోరెన్సిక్ నిపుణులు పోలీసు అధికారులకు , దర్యాప్తు అధికారులకు తెలియజేశారు. అనంతరం డిపూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ సరళాదేవి, ఎపిపి ఖాదర్ భాషా, డాక్టర్ రంగయ్య, డిఎస్పీలు ఫోరెన్సిక్ నిపుణులకు పోలీసు అధికారులు జ్ఞాపికలు అందజేశారు.అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా తో పాటు డిఎస్పీలు బాబు ప్రసాద్ , శ్రీనివాసాచారి ,ఉపేంద్రబాబు, వెంకట్రామయ్య, రామాంజినాయక్ , ఫోరెన్సిక్ ఎక్స్ పర్ట్ లు డా.ఎస్. అనీంబాషా, డా. ఎం. కిశోర్ కుమార్ రెడ్డి, జి.శ్యాంప్రసాద్, కుమారస్వామి , జిజిహెచ్ డాక్టర్లు, పిపిలు, ఎపిపిలు, సిఐలు, ఎస్సైలు, ఫోరెన్సిక్ విభాగం మరియు ఫింగర్ ప్రింట్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారస్తులు సహకరించాలి

నగరపాలక సంస్థ కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు ప్రతినిధి మే 09(రిపబ్లిక్ న్యూస్) నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు వీధి వ్యాపారులందరూ సహకరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో టౌన్ వెండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వీధి వ్యాపారస్తులకు ఐడి కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వెంకటరమణ కాలనీ, సి.క్యాంపు, బిర్లా కాంపౌండ్ ప్రాంతాల్లో సుమారు 100 మంది వ్యాపారం చేసుకునే విధంగా స్మార్ట్ స్ట్రీట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వెండింగ్ కమిటీ ఈ ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 12 నుండి వీధి వ్యాపారస్తుల రీసర్వే ప్రారంభం అవుతుందని, వీధి వ్యాపారస్తుల వద్దకు సచివాలయ సిబ్బంది వచ్చినప్పుడు వాస్తవ సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. ఇప్పటికే సమోదైన వారు ఏవైన మార్పులు చేర్పులు ఉంటే చేసుకోవచ్చని సూచించారు. వెండింగ్ కమిటీ సభ్యులు కార్పొరేటర్ పరమేష్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సిటీ మిషన్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్, స్పెషల్ డ్రైవ్

కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 9): కర్నూలు వారి ఆదేశముల మేరకు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గారు మరియు వారి సిబ్బంది కాల్వ గ్రామం లో వెహికల్ చెక్ నిర్వహిస్తుండగా, %ఖ%.తాండ కు చెందిన లొద్య నరేష్ నాయక్ ను సిబ్బంది పట్టుకొనేందుకు ప్రయత్నించగా బైక్, సారాయి వదిలి పారిపోయినాడు. బైక్ మరియు 30 లీటర్ల నాటు సారాను స్వాధీనము చేసుకొని, సదరు పారిపోయిన మగ వ్యక్తి పై కేసును నమోదు చేశాము అని త్వరలోనే పట్టుకుంటాము అని కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.చంద్రహాస్ తెలిపారు. మరియొక్క కేసులో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.చంద్రహాస్ మరియు సిబ్బంది, %ESTF% ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్ మరియు వారి సిబ్బంది కలిసి మునగాలపాడు గ్రామం నందు దాడులు జరుపగా మధు కృష్ణ అను వ్యక్తి వద్ద 48 %NDPL% మద్యం బాటిల్స్ ను స్వాధీనము చేసుకొని, సదరు వ్యక్తి ని అదుపులోకి తీసుకొని కేసును నమోదు చేసినట్లు కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే.చంద్రహాస్ తెలిపారు. ఈ దాడులలో కర్నూల్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ %ఖ%.నవీన్ బాబు మరియు సిబ్బంది మురహరి రాజు, చంద్ర పాల్, ఈరన్న మరియు మధు పాల్గొన్నారు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ఐరా లక్ష్యం..!!

-ఐరా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంపిక..!! - ప్రతి జర్నలిస్టు స్వేచ్ఛగా వార్తలు రాయడం హక్కు..!!

ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి యలనాటి జాషువా..!!

నంద్యాల, మే 9, రిపబ్లిక్ న్యూస్ :: రాష్ట్రంలో ఫోర్త్ ఎస్టేట్ గా భావించే ప్రతి జర్నలిస్టు సభ్యుల సమస్యలను పరిష్కరించడమే ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) లక్ష్యమని నూతనంగా ఎంపికైన ఐరా రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు జయప్రకాష్ నారాయణ(జేపీ) అన్నారు.గురువారం నంద్యాల ఐరా కార్యాలయంలో ఐరా జాతీయ ప్రధాన కార్యదర్శి జహంగీర్ ఆదేశాల మేరకు జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు..ఇండియన్ రిపోర్టర్ అసోసియేషన్ మొదటి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రతినిధులుగా ఎన్నికైన పి.జయప్రకాష్ నారాయణ,యం.శరత్ బాబు,విజయ్ బాబులతో సమావేశమై కమిటీ కార్యచరణ విషయంపై మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ తమకు రాష్ట్ర బాధ్యతలు అప్పగించడంతో జాతీయ అధ్యక్షులు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు, జాతీయ కమిటీ సభ్యులకు మరియు ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి జాతీయ కార్యదర్శి యలనాటి జాషువా బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల సంక్షేమానికి నిష్పక్షపాతంగా కృషి చేస్తామని జర్నలిస్టుల న్యాయమైన కోరికలను

హక్కులను సాధించేవరకు పోరాడుతామని రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసే దశగా పోరాటం చేస్తామని, వర్కింగ్ జర్నలిస్టుల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు అలాగే వారి పిల్లలకు ఉచిత విద్య,వైద్యం, ఉచిత ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని అలాగే వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ సౌకర్యాన్ని సకాలంలో అందించే విధంగా కృషి చేస్తామని, 50 సంవత్సరాలు దాటిన పాత్రికేయులకు పెన్షన్ సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పించే విధంగా పోరాడుతామని, ప్రతి జిల్లాలో మండలాల్లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు దశగా తమ వంతు కృషి చేస్తామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఐరా అధ్యక్షులు పి.జయప్రకాష్ నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.శరత్ బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ బాబు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేస్తూ ప్రతి జిల్లాలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కమిటీలు వేసి జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని వారు తెలిపారు..నంద్యాల జిల్లాకు అధ్యక్షులుగా సిపిఐ శ్రీనివాసులు (లెజెండ్ శ్రీను), ప్రధాన కార్యదర్శిగా పి.వి.రంగా రావును ఎన్నుకున్నందుకు ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కమిటీకి, జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మహ్మద్ జహంగీర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వేసవి కాలంలో గర్భిణీలకు తగు జాగ్రత్తలు తెలిపిన డాక్టర్ అభినయ్



అవుకు ,మే.09 రిపబ్లిక్ న్యూస్ అవుకు గ్రామంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు వేసవి కాలంలో గర్భిణీ మహిళలు అనారోగ్య సమస్యలకు గురయ్యే అవకాశం ఉంది అని డాక్టర్ అభినయ్ కళ్యాణ్ గారు అవుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర గర్భిణీ స్త్రీలకు ఈ సీజన్ లో అధిక ఉష్ణోగ్రతల కారణంగా డి హైడ్రేషన్ ఇతర ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు గర్భిణీ స్త్రీలు తమ ఆరోగ్యంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బిడ్డ ఎదుగుదలకు కూడా మంచిదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

భారత్-పాక్ ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం

హైదరాబాద్,**మే 9:-(రిపబ్లిక్ న్యూస్)**

భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు– పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్గానుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు, అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

యుద్ధం సమస్యకు పరిష్కారం కాదు

దౌత్యమార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలి

ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్

న్యూఢిల్లీ,మే 9:-(రిపబ్లిక్ న్యూస్) ఏ సమస్యకు యుద్ధం పరిష్కారం కాదని, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఎఐఎంపిఎల్‌బి శుక్రవారం పేర్కొంది. భారత్–పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతపై బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదం మరియు అమాయక పౌరుల హత్య తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఇస్లామిక్ బోధనలలో, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రంథాలలో, మానవ విలువలలో ఉగ్రవాదానికి స్థానం లేదని పేర్కొంది. ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చలు, ఇతర దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేసింది. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదన్నది కూడా వాస్తవమని పేర్కొంది. దేశం, ప్రజల రక్షణ మరియు వారి రక్షణ కోసం తీసుకునే ప్రతి చర్యకు ఎఐఎంపిఎల్‌బి మద్దతు ఇస్తుందని ప్రకటించింది. క్లిష్టమైన సమయాల్లో ప్రజలు, రాజకీయ పార్టీలు, సాయుధ దళాలు మరియు ప్రభుత్వం కలిసి రావాలని స్పష్టం చేసినట్లు– బోర్డు పేర్కొంది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై ఎఐఎంపిఎల్‌బి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. గురువారం జరిగిన ఆఫీస్ బేరర్ల ప్రత్యేక ఆన్‌లైన్ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు– తెలిపింది. తమ 'సేవ్ వక్ఫ్ క్యాంపెయిన్'ను యథావిధిగా కొనసాగిస్తామని, అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బహిరంగ సమావేశాలు , కార్యక్రమాలను మే 16 వరకు వాయిదా వేస్తున్నట్లు– తెలిపింది.

ట్రావెల్ ఏజెంట్స్ కీలక నిర్ణయం

తుర్కియే, జర్ బైజాన్‌లకు టూర్లు రద్దు

న్యూఢిల్లీమే 9:-(రిపబ్లిక్ న్యూస్) భారత్– పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది దేశం దుందుడుకు చర్యలను భారత్ సమర్థంగా తిప్పికొడుతోంది. ఈ పరిణామాల నడుమ అంతర్జాతీయ ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. పాక్‌కు మద్దతుగా నిలుస్తున్న తుర్కియే, అజర్‌బైజాన్ వంటి దేశాలకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ దేశాలకు అనవసర ప్రయాణాలు మానుకోవాలని, అక్కడి సున్నితమైన ప్రాంతాల పర్యటన ప్రణాళికల విషయంలో అప్రమత్తతంగా వ్యవహరించాలని తెలిపాయి. తుర్కియే, అజర్‌బైజాన్, ఉజ్బెకిస్థాన్‌లకు నూతన బుకింగ్‌లను తాత్కాలికంగా నిలిపేయాలని నిర్ణయించినట్లు– పర్యాటక సేవల బ్రాండ్ 'కాక్స్ అండ్ కింగ్స్' వెల్లడించింది. ఈ దేశాలకు అనవసరమైన ప్రయాణాలు మానుకోవాలని భారత ప్రయాణికులకు కాక్స్ అండ్ కింగ్స్ డైరెక్టర్ కరణ్ అగర్వాల్ సూచన చేశారు. పహల్గాం దాడి, తదనంతరం పరిణామాల నేపథ్యంలో ప్రయాణికులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఈజ్‌మైట్రిప్ తెలిపింది. అత్యవసరమైతేనే తుర్కియే, అజర్‌బైజాన్‌లను సందర్శించాలని సూచించింది. ట్రిప్ ఎ÷–లానింగ్‌కు ముందు ట్రావెల్ అడ్వైజరీలను పరిగణనలోకి తీసుకోవాలని ఈజ్‌మైట్రిప్ వ్యవస్థాపకుడు నిశాంత్ ట్వీట్ చేశారు. తుర్కియే, అజర్‌బైజాన్‌లకు అన్ని ప్రయాణ ప్యాకేజీలను నిలిపివేసినట్లు– ట్రావోమింట్ తెలిపింది. ఈ దేశాలకు ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లపై క్యాన్సలేషన్ ఫీజు వసూలు చేయబోమని వెల్లడించింది. అయితే.. అత్యవసర పరిస్థితుల్లో ఎమర్జెన్సీ బుకింగ్‌లు అందుబాటు–లో ఉంటాయని చెప్పింది.

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

గన్‌పార్క్, **,మే 9:-(రిపబ్లిక్ న్యూస్)** : అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద పాత్రికేయులకు, వృత్తి నిర్వహణలో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు.వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలతో పాటు నిరుపేద జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో పింఛను, ఎక్స్‌గ్రేషియాకు సంబంధించిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. మండల కేంద్రాలు, నియోజకవర్గాల స్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు.ట్లు– సంబంధిత ప్రతినిధులు తెలిపారు.

నందికొట్కూరు లో అగ్నిమాపక కేంద్రం

ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

: ఫలించిన ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే జయసూర్యల కృషి -: నేడు నందికొట్కూరు కు ఎంపీ బైరెడ్డి శబరి రాక

: రూ.2.25 కోట్లతో అగ్నిమాపక కేంద్రానికి భూమిపూజ -: హాజరు కానున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

నందికొట్కూరు, మే 09, (రిపబ్లిక్ న్యూస్) : నందికొట్కూరు నియోజకవర్గంలో ఎక్కడ ఏ గడ్డివాములు తగలబడిన, ఏ ఇళ్ళు షర్ట్ సర్క్యూట్ జరిగి ఇబ్బందులు పడుతున్న కూడా ఆ మంటలు ఏర్పడానికి ఎవరికి సాద్యం కాదు. మంటలు అదుపుచేయాలన్న, రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తొలగాలన్న కూడా ఒక అగ్నిమాపక కేంద్రం నందికొట్కూరు కు చాలా అవసరం. అయితే నేటికి ఎన్ని ప్రభుత్వాలు మారినా, అంతమంది నేతలు మారిన అగ్నిమాపక కేంద్రం తీసుకొనిరాలేకపోయారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు కృషితో నందికొట్కూరు కు అగ్నిమాపక కేంద్రం మంజూరు అయ్యింది. నేడు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య లు అగ్నిమాపక కేంద్రం భూమిపూజ కార్యక్రమంలో పాల్గొననున్నారు.నేడు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి హాజరు అవుతున్నారని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, పల్లె పోతుల రఘురామిరెడ్డిలు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేవలం ఒకే ఒక్క అగ్నిమాపక కేంద్రం మంజూరైందని అయితే మన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి కృషి వల్ల మన నందికొట్కూరు నియోజకవర్గానికి మంజూరు చేయించారన్నారు. రూ.2.25 కోట్లతో నేడు అగ్నిమాపక కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరమ్మ నేడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో ఎక్కడ అగ్నిప్రమాదం జరిగిన ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టాలను దృష్టిలో పెట్టుకొని అగ్నిమాపక కేంద్రం కేంద్రం నిధులతో మంజూరు చేయించారన్నారు. నంద్యాల పార్లమెంట్, నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధి బైరెడ్డి శబరమ్మ తోనే సాధ్యమని, నందికొట్కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు కట్టుబడి ఉన్నారన్నారు. శబరమ్మ సహకారంతో మార్కెట్ యార్డు నుండి ఆత్మకూరు రోడ్డు వరకు కూడా రోడ్డుకు ఇరువైపులా డివైడర్లు రోడ్డు మధ్యలో బట్టర్ ఫ్లై సెంట్రల్ లైట్స్ ఏర్పాటు చేయిస్తామన్నారు. నేడు జరగబోయే అగ్నిమాపక కేంద్రం భూమి పూజకు బైరెడ్డి శబరమ్మ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్‌లో సిట్ దాడులు

ఎపి మద్యం కుంభకోసం కేసు -నిందితుల ఇల్లు సోదా..నోటీసులు

హైదరాబాద్,**మే 9:-(రిపబ్లిక్ న్యూస్)**

ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ దూకుడు పెంచింది. ఒకేసారి హైదరాబాద్‌లో మెరుపు దాడులు చేశారు. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాజీ కార్యదర్శి ధనుంజయ్ రెడ్డి, మాజీ పీఏ కృష్ణమోహన్ రెడ్డి, ఆయన కుమారుడు రోహిత్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప ఇళ్లు, కార్యాలయాలపై సిట్ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌లో ఈ కేసు నిందితులైన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప నివాసాలు, కార్యాలయాల కు వెళ్లిన సిట్ అధికారులు అక్కడ నోటీసులు జారీ చేశారు. ఆదివారం ఉదయం 10 గంటలకు విచారణ కోసం విజయవాడలోని సిట్ కార్యాలయానికి రావాలని తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ముడుపుల రూపంలో రూ.3,200 కోట్లు– చేతులు మారినట్లు– సిట్ ప్రాథమిక ఆధారాలు సేకరించింది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన కీలక నిందితులు రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డితో పాటు– మరికొందరి స్టేట్‌మెంట్ల ఆధారంగానూ సిట్ సమాచారం సేకరించింది. పాలసీ రూపకల్పన, ఏ స్థాయిలో ఏ అధికారిని నియమించాలనే విషయంలో ధనుంజయరెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ చెబుతోంది. మద్యం పాలసీ రూపకల్పన, సరఫరాదారుల నుంచి ముడుపుల వసూళ్లు, ఆ సొమ్మును డొల్ల కంపెనీలకు మళ్లించడంలో వీరి పాత్ర ఉందని భావిస్తోంది. పర్సంటేజ్‌ల గురించి చర్చించేందుకు ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి మద్యం కంపెనీ యజమానులతో హైదరాబాద్, తాడేపల్లిలో పలుమార్లు సమావేశం అయ్యారని, వసూలు చేసిన సొమ్మును షెల్ కంపెనీల ద్వారా మళ్లించారని సిట్ దర్యాప్తులో ఆధారాలు సేకరించింది. ఆ సొమ్ము అంతిమంగా ఎవరి ఖాతాకు చేరిందనే విషయం దర్యాప్తులో తేలాల్సి ఉంది. బాలాజీ గోవిందప్ప అందుబాటులో లేకపోవడంతో ఆయన సతీమణికి సిట్ అధికారులు నోటీ–సులు ఇచ్చారు. విచారణకు హాజరు కావాలని నోటీ–సుల్లో సిట్ అధికారులు పేర్కొన్నారు. అలాగే కృష్ణమోహన్ రెడ్డి కూడా ఇంట్లో లేకపోవడంతో ఆయన కుమారుడు రోహిత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నోటీసులు జారీ చేసి వారి ఇళ్లల్లో సిట్ ప్రత్యేక అధికారులు దాడులు ప్రారంభించారు. ఒకేసారి హైదరాబాద్‌లో ముగ్గురు కీలక నిందితుల ఇళ్లపై సిట్ అధికారులు దాడులు చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం వెలుగుచూసింది. కూటమి ప్రభుత్వం ఈ స్కాంలో ఉన్న వ్యక్తులపై దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఈ కేసును సిట్‌కు అప్పగించింది. సిట్ అధికారులు ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఇప్పటికే ఈ కేసులో రాజ్ కసిరెడ్డితో పాటు– మరికొంతమందిని అధికారులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే సిట్ అధికారులు హైదరాబాద్‌లో సోదాలు జరుపుతున్నారు. మే 11వ తేదీ తమ ఎదుట విచారణకు హాజరు కావాలంటూ సిట్ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు. . లిక్కర్ స్కాంలో కృష్ణమోహన్ రెడ్డి కీలకంగా ఉన్నారు. విచారణకు హాజరుకాకుండా కృష్ణమోహన్ రెడ్డి తప్పించుకు తిరుగుతున్నారని అధికారులు తెలిపారు. ముందస్తు బెయిల్ కోసం కృష్ణమోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా కృష్ణమోహన్ రెడ్డి సుప్రీంకోర్టులో వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్ అయింది.

పేరంటాలు కోరిక తీర్చిన పవన్

పార్టీ కార్యాలయంలో కలసి భోజనం - చీరతో పాటు లక్ష నగదు బహుకారణ

అమరావతి,మే 9:-(రిపబ్లిక్ న్యూస్) : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. తన వీరాభిమాని అయిన 96 ఏళ్ల వృద్ధురాలు పోతుల పేరంటాలుతో కలిసి భోజనం చేశారు. పేరంటాలు కోరిక మేరకు శుక్రవారం జనసేన క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి.. ఆవిడతో కలిసి పవన్ భోజనం చేశారు. అంతేకాదు చీర, లక్ష రూపాయల నగదును కూడా అందించారు. డిప్యూటీ– సీఎంను కలవడమే కాకూండా.. భోజనం చేయడంతో పేరంటాలు సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పవన్ కల్యాణ్‌తో పేరంటాలు భోజనం వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాకినాడ జిల్లా కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన పోతుల పేరంటాలు.. పవన్ కల్యాణ్, జనసేన పార్టీకి వీరాభిమాని. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీ తెలిసిందే. పవన్ మీది అభిమానంతో ఆయన విజయం సాధించాలని గ్రామంలోని వేగులమ్మ తల్లికి పేరంటాలు పొర్లు దండాలు పెట్టారు. పవన్ గెలిస్తే అమ్మవారికి గరగ చేయించి సమర్పిస్తానని మొక్కుకున్నారు. పవన్ భారీ మెజారితో గెలవడంతో.. తనకు వచ్చే పింఛను సొమ్ములో రూ.2,500 చొప్పున పోగు చేసింది. 2025 మే నెలతో రూ.27 వేలు కాగా.. ఆ సొమ్ముతో అమ్మవారికి గరగ చేయించి సోమవారం సమర్పించారు. ఈ సందర్భంగా పవన్‌తో కలిసి భోజనం చేయాలనుందని చెప్పారు. విషయం తెలుకున్న డిప్యూటీ సీఎం ఈరోజు పేరంటాలును క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించారు. ఆమెతో కలసి భోజనం చేయడంతో పాటు, ఆమెను అక్కున చేర్చుకుని తన ప్రేమను చాటారు.

కమలహాసన్ ఈవెంట్‌వాయిదా



Raajkamal Films International

New # 404, (Old # 218), T.T.K Road, Alwarpet, Chennai - 600 018.
Phone : 044-2433 4140 Fax : 044-2434 0008

09.05.2025

STATEMENT FROM KAMAL HAASAN

Art can wait. India comes first.

In view of the developments at our nation's border and the current state of heightened alert, we have **decided to reschedule the audio launch of *Thug Life***, originally planned for the 16th of May.

As our soldiers stand firm on the frontlines with unflinching courage in defence of our motherland, I believe it is a time for quiet solidarity, not celebration. A **new date will be announced at a later, more appropriate time.**

At this time, our thoughts are with the brave men and women of our armed forces who stand vigilant, safeguarding our nation. As citizens, it is our duty to respond with restraint and solidarity. **Celebration must make way for reflection.**

– Kamal Haasan

కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా సినిమా థగ్ లైఫ్. జూన్ 5న రిలీజ్ కానున్న ఈ సినిమా ఆడియో లాంచ్ ను ఘనంగా నిర్వహించాలని మేకర్స్ ప్లాన్ చేశారు. మే 16న ఈ సినిమా ఆడియో లాంచ్ ను చేయాలని ఆల్రెడీ ప్లాన్ చేయగా, తాజా పరిణామాల నేపథ్యంలో చిత్ర యూనిట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఇది సెలబ్రేషన్స్ టైమ్ కాదని, మూవీ ఆడియో రిలీజ్ ఈవెంట్ ను మేకర్స్ పోస్ట్ పోన్ చేశారు. ఈ విషయాన్ని కమల్ హాసన్ స్వయంగా ఓ ప్రెస్ నోట్ ద్వారా తెలిపారు. మాతృభూమి పరిరక్షణలో పోరాటం చేస్తున్న ఈ టైమ్ లో మనం సెలబ్రేట్ చేసుకోవడం కరెక్ట్ కాదని వెల్లడించారు. మేం దేశ పౌరులుగా బాధ్యతతో వ్యవహరిస్తున్నాం, సైనికులకు మా మద్దతు తెలియచేస్తున్నాం, అందుకే మే 16న జరగాల్సిన ఆడియో రిలీజ్ ను వాయిదా వేస్తున్నామని, త్వరలోనే కొత్త డేట్ ను అనౌన్స్ చేస్తామని కమల్ తెలిపారు. 1987లో నాయకన్ సినిమాతో కమల్– మణిరత్నం కాంబినేషన్ లో సినిమా వచ్చింది. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్లకు వీరి కాంబినేషన్ లో థగ్ లైఫ్ వస్తోంది. గ్యాంగ్ స్టర్, యాక్షన్ డ్రామా నేపథ్యంలో రూపొందుతున్న థగ్ లైఫ్ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, శింబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు కమల్ హాసన్ నిర్మాతగా కూడా వ్యవహరిస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమా నుంచి రిలీజైన పోస్టర్లు, టీజర్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది.

నా పిల్లలను అలా మాత్రం పెంచను : ఇలియానా

ఒకప్పుడు తెలుగు తెరపై అగ్ర కథానాయికగా వెలుగొందిన గోవా సుందరి ఇలియానా ప్రస్తుతం తన వ్యక్తిగత జీవితంపై పూర్తి దృష్టి సారించారు. త్వరలోనే రెండో బిడ్డకు ఆమె జన్మను ఇవ్వబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో ముచ్చటించిన ఇలియానా, పిల్లల పెంపకం మరియు నిజమైన ప్రేమ గురించి తన అమూల్యమైన అభిప్రాయాలను పంచుకున్నారు.కెరీర్‌లో ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడే తెలుగు చిత్రసీమకు దూరమై, బాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఇలియానా, అక్కడ కూడా పలు చిత్రాల్లో నటించి మెప్పించారు. అయితే, గత కొంతకాలంగా సినిమాలకు విరామం ప్రకటించిన ఆమె, తన వ్యక్తిగత జీవితానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇటీవల సోషల్ మీడియా ద్వారా అభిమానులతో నిర్వహించిన ఒక ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో ఇలియానా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక అభిమాని, "పిల్లలు మంచిగా పెరగాలంటే తల్లిగా ఏం చేయాలి? నిజమైన ప్రేమ అంటే ఏమిటి?" అని ప్రశ్నించారు. దీనికి ఇలియానా ఎంతో పరిణతితో కూడిన సమాధానమిచ్చారు."ప్రేమను 'సంపాదించుకోవాలి' అనే భావనతో మాత్రం నా పిల్లల్ని పెంచను. ఎందుకంటే, అది నేను అనుభవించిన అత్యంత చెత్త అనుభూతి" అని ఇలియానా తెలిపారు. "ప్రేమ అనేది స్వతహాగా ఉండాలి. అది సంపాదించుకుంటే వచ్చే వస్తువు కాదు. గౌరవం, ఆనందంలాగే ప్రేమ కూడా సహజంగా, స్వచ్ఛంగా ఉండాలి" అని ఆమె వివరించారు."నా పిల్లలను దయగల వ్యక్తులుగా, ఎల్లప్పుడూ సంతోషంగా, ఆరోగ్యంగా జీవించేలా పెంచాలనుకుంటున్నాను. ప్రతి తల్లిదండ్రులూ కోరుకునేది ఇదేనని నేను భావిస్తున్నాను. పిల్లలు తమ తల్లిదండ్రులచే ఎంతగా ప్రేమించబడుతున్నారో వారికి తెలిసేలా చేయడానికి నా వంతు కృషి చేస్తాను. సహజసిద్ధమైన తల్లి ప్రేమ, భావోద్వేగాలను నేను ఎంతగానో ఇష్టపడతాను" అని ఇలియానా తన మనసులోని మాటను పంచుకున్నారు.

శ్రీవిష్ణుకి మరో హిట్

శ్రీ విష్ణు తాజా చిత్రంగా ఈ రోజున ప్రేక్షకుల ముందుకు 'సింగిల్' వచ్చింది. టీజర్ .. ట్రైలర్ జనంలోకి వచ్చేంతవరకూ పెద్దగా బజ్ లేదు. అయితే ఆ తరువాత కొన్ని వివాదాస్పదమైన అంశాలు అందరి దృష్టినీ ఈ సినిమా వైపుకు మళ్లించాయి. దానికి తోడు చాలా కాలం తరువాత ఒకేసారి హాట్ బ్యూటీలను తెరపై చూసే అవకాశం కూడా ఈ సినిమాతో కలిగింది. ఏదైతేనేం ఈ సినిమాకి మంచి ఓపెనింగ్స్ అయితే పడ్డాయి. శ్రీవిష్ణుకి సరైన హిట్ పడి చాలాకాలమే అయింది. అందువలన గట్టి హిట్ ఒకటి పడాల్సిందే అనే పట్టుదలతో ఆయన ఉన్నాడు. ఈ నేపథ్యంలో వచ్చిన 'సింగిల్' తో ఆయనకి హిట్ పడినట్టేనా? అనే ప్రశ్న రేజ్ అవుతోంది. థియేటర్ రెస్పాన్స్ అందుకు సమాధానంగా కనిపిస్తోంది. అందుకు అవసరమైన అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయనే టాక్ బలంగా వినిపిస్తోంది. కథ పాతదే అయినా ట్రీట్మెంట్ ఇంట్రెస్టింగ్ గా ఉందని అంటున్నారు. మేకింగ్ క్వాలిటీ విషయంలో మరింత శ్రద్ధ పెట్టవలసిందనీ అంటున్నారు. ఈ మధ్య కాలంలో సినిమాలలో కమెడియన్స్ చాలామంది కనిపిస్తున్నారు .. కానీ కామెడీనే కనిపించడం లేదు. అలా కాకుండా ఈ సినిమాలో కామెడీ బాగా వర్కౌట్ అయిందని చెబుతున్నారు. కొన్ని సినిమాలలో కథ .. మరికొన్ని సినిమాలలో కథనం .. పాటలు ఆ సినిమా సక్సెస్ లో ప్రధానమైన పాత్రను పోషిస్తూ ఉంటాయి. అలా చూసుకుంటే సంభాషణలు .. సన్నివేశాలు ఈ సినిమాను సక్సెస్ దిశగా నడిపించే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

సైనికుల సంక్షేమం కోసం
అల్లు అరవింద్ స్ఫూర్తి!

ఇండియా – పాక్ వార్ దృశ్యాలు గగుర్పాటుకు గురి చేస్తున్నాయి. పాక్ ఉగ్ర మూకలపై భారతదేశం ఆధిపత్యం సాధించింది. దీనికి ప్రజలు, సెలబ్రిటీల నుంచి మద్ధతు లభిస్తోంది. క్రూరమైన ఉగ్రవాదులను మట్టుపెడుతున్న భారతీయ సైన్యం పనితనానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు కురుస్తున్నాయి. ఆపత్కాలంలో మేమున్నాం అంటూ స్పందించే టాలీవుడ్ లో తొలిగా భారత సైన్యానికి విరాళాల రూపంలో తమవంతు సాయం చేసేందుకు అగ్రనిర్మాత అల్లు అరవింద్ ముందుకు వచ్చారు. ఈరోజు విడుదలైన సింగిల్ మూవీ మొదటి రోజు కలెక్షన్స్ నుంచి కొంత భాగాన్ని సైనికులకు విరాళంగా ఇస్తున్నామని ప్రకటించారు. దేశం కోసం ప్రజల్ని కాపాడటం కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయక సైనికులు పోరాడుతున్నారు. వారి సంక్షేమం కోసం సహాయం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత. మా వంతు విరాళంగా సింగిల్ మూవీ మొదటి రోజు వసూళ్ల నుంచి కొంత మొత్తాన్ని సైనికుల సంక్షేమం కోసం అందిస్తున్నాం.. అని అరవింద్ ప్రకటించారు. అల్లు అరవింద్ ప్రకటన అందరిలో స్ఫూర్తి నింపుతోంది. మరింత మంది టాలీవుడ్ ప్రముఖులు ముందుకు వచ్చి భారత సైన్యం సాయానికి ప్రేరణనిచ్చే ప్రకటన ఇది. ప్రకృతి వైపరీత్యాలు, వరదల సమయంలో ప్రతిసారీ టాలీవుడ్ సాయానికి ముందుకు వస్తోంది. వరదల్లో మునిగిన నగరాల పునర్నిర్మాణం కోసం తెలుగు స్టార్లు ఆర్థిక విరాళాల్ని ప్రకటించారు. ఇప్పుడు ఆర్మీ బలోపేతానికి విరాళాలు అవసరం. తెలుగు ప్రజలు కూడా పాక్ పై పోరాడుతున్న భారతీయ సైనికుల కోసం సాయానికి తమవంతుగా ముందుకు వస్తున్నారు. ప్రజలు, సెలబ్రిటీల నుంచి మద్ధతు సైనికులకు మరింత బలాన్నిస్తుందనడంలో సందేహం లేదు.

'పెద్ది'లో శ్రీలీల ఐటమ్ సాంగ్?

అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప 2 సినిమాలో కిస్సిక్ అంటూ శ్రీలీల చేసిన ఐటమ్ సాంగ్ సినిమాను మరో స్థాయికి తీసుకు వెళ్లింది. అందుకే శ్రీలీల క్రేజ్ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో పెరిగింది. కిస్సిక్ కారణంగానే బాలీవుడ్‌లో సినిమాను చేసే అవకాశంను దక్కించుకుంది. తమిళనాట కూడా ఈ భామ ఒక సినిమాను చేస్తోంది. హీరోయిన్‌గా వరుసగా సినిమాలు చేస్తున్న శ్రీలీల త్వరలోనే తెలుగులో ఒక బిగ్ సినిమాలో ఐటమ్ సాంగ్ చేయబోతుందనే వార్తలు వస్తున్నాయి.రామ్ చరణ్ హీరోగా ఉప్పెన దర్శకుడు బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందుతున్న పెద్ది సినిమాలో హీరోయిన్‌గా జాన్వీ కపూర్ నటిస్తున్న విషయం తెలిసిందే. బుచ్చి బాబు ఈ సినిమా కోసం ఒక స్పెషల్ సాంగ్‌ను ప్లాన్ చేస్తున్నాడట. ఈ పాటను శ్రీలీలతో చేయిస్తే ఎలా ఉంటుంది అనే విషయాన్ని నిర్మాతలు చర్చించారని సమాచారం. పుష్ప 2 సినిమాలో శ్రీలీల ఐటమ్ సాంగ్‌తో ఆకట్టుకుంది. దీంతో 'పెద్ది'లో శ్రీలీలను ఐటమ్ సాంగ్ కు ఎంపిక చేస్తే బాగుంటుదని ఫిల్మ్‌మేకర్స్ భావిస్తున్నారట. ఏఆర్ రెహమాన్ సంగీతం అందించే ఈ పాట సమ్‌థింగ్ స్పెషల్‌గా ఉంటుందట.

జవాన్ వీరమరణం పొందడం బాధాకరం

మంత్రి ఎన్ఎండి ఫరూక్



కర్నూలు, ప్రతినిధి మే 09(రిపబ్లిక్ న్యూస్)
పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఒక ప్రకటన విడుదల చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం పుట్ట గుండ్లపల్లి తాండకు చెందిన మురళి నాయక్ దేశం కోసం వీరుని మరణం పొందడం మనసు కల చివేసింది అన్నారు. పాకిస్తాన్ భారత్ మధ్య జరిగిన యుద్ధంలో దేశం కోసం వీరమరణం పొందిన మురళి నాయక్ సత్యసాయి జిల్లా వాసి . మురళి నాయక్ వీరమరణం తెలుగు ప్రజలకే గాక దేశ ప్రజలందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. యుద్ధంలో మురళి నాయక్ ప్రదర్శించిన ధైర్య సాహసాలకు సెల్యూట్ చేస్తున్నామన్నారు. మురళి నాయక్ పవిత్ర ఆత్మకు వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.

వీరజవాన్ కుటుంబానికి అండగా ఉంటాం: కైలాష్ నాయక్

కర్నూలు ప్రతినిధి మే 09 (రిపబ్లిక్ న్యూస్)ఇండియా పాకిస్థాన్ యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ చిత్ర పటానికి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కైలాష్ నాయక్ నివాళులు అర్పించారు. కర్నూలు లోని బిర్లా కాంపౌండ్ లో ఉన్న లంబాడి హక్కుల పోరాట సమితి కార్యాలయంలో నిర్వహించిన ఈకార్యక్రమం లో సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తాండా కు చెందిన జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. దేశం కోసం వీరమరణం పోందిన జవాన్ ఆత్మ కు శాంతి కలగాలని కైలాష్ నాయక్ కోరారు. మృతి చెందిన వీర జవాన్ కుటుంబానికి దేవుడు ధైర్యం కల్పించాలని కోరారు. పుట్టగుండ్లపల్లి తాండా కు చెందిన శ్రీరామ్ నాయక్ కు మురళీ నాయక్ ఒకరే సంతానం అని కైలాష్ నాయక్ తెలిపారు. ఈకార్యక్రమంలో నాగరాజు నాయక్, రామాంజనేయులు నాయక్,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మూడో రోజుకు చేరుకున్న కార్మికుల సమ్మె

కర్నూల్లో ప్రతినిధి మే 09 (రిపబ్లిక్ న్యూస్)ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కర్నూలులో సిబ్బంది నిరసన దీక్షలు చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 15 సంవత్సరాలు దాటిన కార్మికులను రెగ్యులర్ చేయాలన్నారు. హెచ్.ఆర్. పాలసీ అమలు చేయాలని వారు కోరారు. విధి నిర్వహనలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలన్నారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించ కుంటే విధులు బహిస్కరిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమం లోవెంకటేశ్వర్లు,మనోహర్, సమీర్ బాష, జహంగీర్ బేగ్, లక్ష్మణ్ స్వామి, హర్ష, మురళి, సలీం తదితరులు పాల్గొన్నారు.

రూ.20 చెల్లిస్తే రూ.2లక్షల బెనిఫిట్

ఏపీ ఉపాధి కూలీలకు ప్రమాద బీమా

కర్నూలు బ్యూరో, మే 9 (రిపబ్లిక్ న్యూస్):
ఏపీలో ఈ కొత్త పథకం గురించి తెలుసా.. రూ.20 కడితే రూ.2లక్షలు.. దరఖాస్తు చేస్కోండి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు వెళ్లే పేద కార్మికుల కోసం ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రమాదంలో చనిపోయినా, వికలాంగులైనా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. ప్రభుత్వం బీమా పరిహారాన్ని పెంచింది. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి కార్మికులు బ్యాంకు లేదా పోస్టాఫీసులో ఖాతా తెరవాలి. మరిన్ని వివరాలు తెలుసుకొని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి!
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు వెళ్లే పేద కార్మికుల కోసం పెద్ద మనసుతో మంచి నిర్ణయం తీసుకుంది. ఉపాధి హామీ కార్మికులు ప్రమాదాల్లో చనిపోతుండటంతో వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఏపీ ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ఉపాధి హామీ కార్మికులకు బీమా పథకాలు వర్తింపజేయాలని నిర్ణయించింది. ప్రమాదవశాత్తు మరణించినా, శాశ్వతంగా వికలాంగులైనా పరిహారం పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఉన్న రూ.50 వేల పరిహారాన్ని రూ.2 లక్షలకు పెంచగా.. తల్లిదండ్రులతో పాటు వచ్చే ఆరేళ్లలోపు పిల్లలకు కూడా పరిహారం పెంచింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.గతంలో ఈ బీమా పథకాలు అమలు చేసినా..చాలా కొద్దిమంది మాత్రమే వాటిని ఉపయోగించుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అందరికీ బీమా వర్తింపజేయాలని నిర్ణయించింది. దీని కోసం కార్మికులందరూ బ్యాంకు లేదా పోస్టాఫీసులో ఖాతా తెరిచి.. ఆధార్ కార్డును అనుసంధానం చేసుకోవాలని సూచించింది. ఈ బీమా పథకం ఉంటే.. దురదృష్టవశాత్తు మరణించినా లేదా వైకల్యం సంభవించినా ఆర్థికంగా సాయం అందుతుంది. ఈ మేరకు ప్రభుత్వం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన , ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలను అమలు చేయనుంది.
సురక్ష బీమా యోజన పథకం ద్వారా ప్రతి కార్మికుడికి లబ్ధి చేకూరుతుంది. జీవనజ్యోతి బీమా యోజన పథకం కుటుంబంలో పెద్దకు మాత్రమే వర్తిస్తుంది. ఒకవేళ కుటుంబ పెద్ద చనిపోతే, రెండు పథకాల ద్వారా కలిపి రూ.4 లక్షల వరకు ప్రయోజనం పొందే అవకాశం ఉంది. అదే సురక్ష బీమా యోజనకు 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులు. దీనికి ఏడాదికి రూ.20 ప్రీమియం చెల్లిస్తే.. ఒకవేళ ప్రమాదవశాత్తు మరణిస్తే లేదా శాశ్వత వైకల్యం సంభవిస్తే రూ.2 లక్షలు పరిహారం ఇస్తారు. పాక్షిక వైకల్యానికి రూ.లక్ష చెల్లిస్తారు. జీవనజ్యోతి బీమా యోజనకు 10 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులు. దీనికి ఏడాదికి రూ.436 ప్రీమియం చెల్లించాలి. ఒకవేళ మరణిస్తే రూ.2 లక్షల పరిహారం అందిస్తారు.ఈ బీమాల విషయాన్ని గమనించి ఉపాధి హామీ కార్మికులందరూ ఈ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఉపాధి హామీ కార్మికుల బీమా పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలని నిర్ణయించిన విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రామికుల దినోత్సవంలో ప్రకటించారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన శ్రామికులకు ఇస్తున్న పరిహారం పెంచుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

మే 12వ తేది నుండి మే 20వ తేది వరకు సప్లిమెంటరీ పరీక్షలు

మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు వ్రాయనున్న 10,779 మంది విద్యార్థులు

ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్న 3325 మంది విద్యార్థులు

42 పరీక్షా కేంద్రాల్లో పరీక్షల నిర్వహణ

జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

నంద్యాల ప్రతినిధి , మే, 09, రిపబ్లిక్ న్యూస్ :-
ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో డిఐఓ సునీత, డిఈసి మెంబెర్స్ రామన్, కృష్ణయ్య, ప్రభాకర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 12వ తేది నుంచి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉ.9.గం.ల నుండి మ.12.గం.ల వరకు మొదటి సంవత్సర పరీక్షలు, మ.2:30.గం.ల నుండి సా.5:30 గం.లకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి సంవత్సరంకు సంబంధించి జనరల్ విభాగంలో 10,192 మంది, వొకేషనల్ 587 మొత్తంగా 10,779 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి జనరల్ విభాగంలో 2,959 మంది, వొకేషనల్ 366 మొత్తంగా 3325 విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరుగుతుందన్నారు. సప్లిమెంటరీ పరీక్షలను 42 పరీక్షా కేంద్రాల్లో (ప్రభుత్వ జూనియర్ కళాశాల-19, ఏపి మోడల్ స్కూల్స్-2, ప్రైవేటు అన్ఎయిడెడ్ జూనియర్ కళాశాలు-19) నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు వైద్యశాఖ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఆశా, ఎఎన్ఎంలతో మెడికల్ కిట్స్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందిని డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఇబ్బంది లేకుండా బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్స్ మూసి ఉంచేలా చూడాలన్నారు. అదే విధంగా పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. సున్నిత/సమస్యాత్మక పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా పూర్తి అయిన తర్వాత పరీక్షా పత్రాలను ఎప్పటికపుడు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టండి

మాదకద్రవ్యాల నియంత్రణపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించండి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ప్రతినిధి, మే 09, రిపబ్లిక్ న్యూస్:-
భారత ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఈ మేరకు మాదకద్రవ్యాలకు యువత, విద్యార్థులు బానిస కాకుండా సంపూర్ణ అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25 పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు రయిజ్ ఫాతిమా, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ రవికుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, డిఐఓ సునీత, ఐసిడిఎస్ పిడి లీలావతి, జువైనల్ హెూం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ దేశంలో మత్తు పదార్థాల నివారణకు భారత ప్రభుత్వం నషా ముక్త్ భారత్ అభియాన్ అనే కార్యక్రమాన్ని 2020లో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ మేరకు మాదకద్రవ్యాల నివారణకు సంబంధిత అధికారుల నుండి నివేదికలు సేకరించి పకడ్బందీ ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. అదే విధంగా పాఠశాల, కళాశాలలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల వ్యసనాలకు బానిసైతే కలిగే దుష్ప్రభావాలపై వీడియోలు ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జన సమూహ ముఖ్య కూడలి ప్రాంతాలలో హెూర్డింగులు ఏర్పాటుతో పాటు, వాల్ పోస్టర్లు ప్రదర్శించాలన్నారు. కళాజాత బృందాల ద్వారా మత్తు పదార్థాల నియంత్రణకు అవగాహన కల్పించాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణ కరపత్రాలు కళాశాలలోని ఆడిటోరియం, క్యాంటీన్, లైబ్రరీలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక బృందాలను భాగస్వామ్యం చేసి మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్యాల నివారణ కోసం జూన్ 1వ తేది నుండి జూన్ 26వ తేది వరకు సంబంధిత అధికారులు బృందాలుగా వెళ్లి నిర్దేశించిన కార్యక్రమాలను చేపట్టి అవగాహన తీసుకురావాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకుగాను వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలను నిర్వహించాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. బలహీన వర్గాల కాలనీల్లో తల్లిదండ్రులు మద్యం సేవిస్తే పిల్లలపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలన్నారు. ఏ మత్తు పదార్థం సేవిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు, అనారోగ్యాలు కలుగుతాయో అన్న అంశాలపై అవగాహన తీసుకురావాలన్నారు.
అనంతరం నషా ముక్త్ భారత్ అభియాన్ వార్షిక కార్యాచరణ ప్రణాళిక 2024-25లో చేర్చాల్సిన అంశాలపై డిఈఓ, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్, ఐసిడిఎస్ పిడి, జువైనల్ హెూం సూపరింటెండెంట్, డిఆర్డిఎ కోఆర్డినేటర్, డిఐఓ, మెప్మా, వైద్య సిబ్బంది జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్ ప్రతి అక్షరం ప్రజల కోసం

9948814188,
9985876888

ప్రకటన

ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు,
శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501

డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001

బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com